

# విజ్ఞాన భైరవ తంత్రం

*శ్రీ దేవ్యువాచ* /

1. *శ్రుతం దేవ మయా సర్వం రుద్రయామలసంభవమ్/*

   *త్రికభేదమశేషేణ సారాత్సారవిభాగశః* //

౧. శ్రీ దేవి చెప్తున్నది: ఓ దేవా, నేను రుద్ర మరియు శక్తి యొక్క కలయిక బహిర్గతం మరియు రుద్రయామల తంత్రం నుండి ఉద్భవించిన వివరాలు విన్నాను. నేను త్రిక లేదా శక్తి యొక్క మూడు విభాగాలు అన్ని జ్ఞానాల యొక్క సారాంశాన్ని ఏర్పరుస్తుంది అని కూడా అర్థం చేసుకున్నాను ||

2. *అధాపి న నివృత్తో మే సంశయః పరమేశ్వర* /

   *కిం రూపం తత్త్వతో దేవ శబ్దరాశికలామయమ్* //

౨. ఓ సర్వోన్నతుడైన ప్రభువా, నేను అన్నీ విన్నాను అయినప్పటికీ నేటికి కూడా నా సందేహాలు తీరలేదు. ఓ దివ్య మూర్తీ, ఏమిటి మీ యొక్క యదార్ధం? మీరు శక్తా లేదా అన్ని మంత్రాలు నుండి పుట్టిన ధ్వని కలిగి ఉన్న శక్తియా?

3. *కిం వా నవాత్మభేదేన భైరవే భైరవాకృతౌ* /

   *త్రిశిరోభేదభిన్నం వా కిం వా శక్తిత్రయాత్మకమ్* //

౩. భైరవ ఆగమంలో వివరించినట్లుగా తొమ్మిది మార్గాల్లో ఉన్నత చైతన్యంలో ప్రవేశించి మీ యదార్థాన్ని గ్రహించావచ్చా? ఇది త్రిశిర భైరవ తంత్రంలో ఉన్న విధానం కన్నా విభిన్నమైనదా? లేదా మూడు శక్తి రూపాలైన పర, పరాపర మరియు అపర యొక్క జ్ఞానం ద్వారా గ్రహించావచ్చా? ఓ భైరవా, ఇవి నా సందేహాలు||

4. *నాదబిందుమయం వాపి కిం చంద్రార్ధనిరోధికాః* /

   *చక్రారూఢమనచ్కం వా కిం శక్తిస్వరూపకమ్* //

౪. ఇది నాద మరియు బిందు లేక అతీంద్రియ ఆరోహణ కేంద్రాలు లేక ఏ కదలికా లేకుండా ఉద్భవించే శబ్దం మీద దృష్టి కేంద్రీకరించడం ద్వారా గ్రహించావచ్చా? లేక ఇది అర్ధచంద్రుని రూపమా? లేక ఇది శక్తి యొక్క మరియొక రూపమా?

5. *పరాపరాయాః సకలమ్ అపరాయాశ్చ వా పునః /*

*పరాయా యది తద్వత్స్యాత్ పరత్వం తద్ విరుధ్యతే //*

౫. మీ యదార్థస్థితి అనంతమూ మరియు అంతర్గతమా? పూర్తిగా అనంతము మరియు పూర్తిగా అంతర్గతమూనా? అది అంతర్గతమైతే అప్పుడు అనంత స్వభావం వ్యతిరేకం కదా ||

6. *న హి వర్ణవిభేదేన దేహభేదేన వా భవేత్ /*

*పరత్వమ్ నిష్కళత్వేన సకలత్వే న తద్భవేత్ //*

౬. పరత్వము లేదా అనంతమూ వర్ణాల్లో, శబ్దాల్లో, రూపాల్లో వర్గీకరించబడలేదు కదా. మరి అనంతము అవిభాజ్యమైనప్పుడు నిర్వచించలేనిది మరియు ఇతరములతో కలవనిది కదా ||

7. *ప్రసాదం కురు మే నాథ నిఃశేషం ఛిన్ధి సంశయమ్ /*

*భైరవ ఉవాచ /*

*సాధు సాధు త్వయా పృష్టం తంత్రసారమిదం ప్రియే//*

౭. ఓ దేవా, నా సందేహాలను ఆనందంగా నాశనం చెయ్యండి.

భైరవుడు చెప్తున్నాడు: సరైన సందేహాలనే అడిగావు. నీవు అడిగినది తంత్రం యొక్క సారాంశం ||

8. *గూహనీయతమం భద్రే తథాపి కథయామి తే /*

*యత్కించిత్సకలమ్ రూపమ్ భైరవస్య ప్రకీర్తితమ్ //*

౮. ఓ సాధ్వీ, ఇది తంత్రములలో అత్యంత రహస్యమైనది అయినప్పటికీ భైరవ రూపముల గురించి ఏమి నిర్వచింపబడినదో చెపుతాను||

9. *తదసారతయా దేవి విజ్ఞేయం శక్రజాలవత్ /*

*మాయాస్వప్నోపమం చైవ గంధర్వనగరభ్రమమ్ //*

౯. ఓ దేవీ, భ్రాంతిజనక స్వప్నం వంటి ఇంద్రుని సాలెగూడులా మరియు గంధర్వసంగీతం యొక్క మాయలా, భైరవ సకారతత్త్వం అవాస్తవం మరియు ఏ ఆధ్యాత్మిక విలువా లేనిది ||

10. *ధ్యానార్థం భ్రాంతబుద్ధినామ్ క్రియాడంబరవర్తినామ్ /*

*కేవలం వర్ణితం పుంసాం వికల్పనిహతాత్మనామ్ //*

౧౦.సకార సాధనాలు మతిభ్రమించి తప్పుదోవ పట్టిన ఆలోచనలకి ఎర అయినటువంటివి లేదా లౌకిక చర్యల వైపు మొగ్గు చూపేవి మరియు ధ్యానమార్గాన్ని అడ్డగించే ఆడంబర ఆచారాలు ||

11. *తత్త్వతో న నవాత్మాసౌ శబ్దరాశిర్న భైరవః /*

*న చాసౌ త్రిశిరా దేవో న చ శక్తిత్రయాత్మకః //*

౧౧. వాస్తవానికి భైరవతత్త్వం నవరూపాలు, ఒక అక్షరమాల, మూడు ప్రవాహాలు మరియు మూడు శక్తి రూపాలు – ఇవేవీ కానే కాదు ||

12. *నాదబిందుమాయో వాపి న చంద్రార్ధనిరోధికాః /*

*న చక్రక్రమసంభిన్నో న చ శక్తిస్వరూపకః //*

౧౨. భైరవతత్త్వం నాదం మరియు బిందు, అర్ధచంద్రుడు, తీక్షణమైన సప్తచక్రాలు, శక్తిరూపాలు వీటన్నింటిలో గ్రహించబడేది కాదు ||

*13. అప్రబుద్ధమతీనామ్ హి ఎతా బలవిభీషికాః /*

*మాతృమోదకవత్సర్వం ప్రవృత్త్యర్థముదాహృతం //*

౧౩. పైన భైరవరూపం గురించి చెప్పబడినవన్నీ తల్లి తన బిడ్డని తీపితో ప్రలోభపెట్టినట్టుగా - పిల్లలను భయపెట్టడానికి చెప్పే కథల్లా, ప్రజలను అపరిక్వతెలివితో ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించడానికి ప్రేరేపణ చేసేటివంటివి ||

*14. దిక్కాలకలనోన్ముక్తా దేశోద్దేశావిశేషిణీ /*

*వ్యపదేష్టుమశక్యాసావకథ్యా పరమార్థతః //*

౧౪. తుదకి భైరవస్థితి సమయం, స్థలం, దిశ, వీటన్నింటితో కొలవబడేది కాదు. ఒక ప్రత్యేక లక్షణం మరియు హోదాతో సూచించబడేది కాదు ||

*15. అంతః స్వానుభవానందా వికల్పోన్ముక్తగోచరా /*

*యావస్థా భరితాకారా భైరవీ భైరవాత్మనః //*

౧౫. ఒకరి మనసు మార్పులు మరియు ఆలోచనాప్రక్రియ నుండి విముక్తమైనప్పుడు అంతర్గత అవగాహన యొక్క ఆనందంతో అన్ని వైరుధ్యాల నుండి విముక్తమై సంపూర్ణత్వ స్థితితో, విశ్వానికే నివాసమైన భైరవిగా పిలవబడే భైరవుడి అత్మానుభవం కలుగుతుంది.

*16. తద్వపుస్తత్త్వతో జ్ఞేయం విమలం విశ్వపూరణం /*

*ఏవం విధే పరే తత్త్వే కః పూజ్యః కశ్చ తృప్యతి //*

౧౬. అతడి స్వభావం యొక్క తత్త్వం అమిశ్రమమై విశ్వం అంతటా ఆవరించి ఉంటుంది. మహోన్నత యదార్థం యొక్క తత్త్వం ఇది అయినప్పుడు ఎవరు ఆరాధనా వస్తువు మరియు ఎవరిని పూజల ద్వారా శాంతిపరచాలి?

*17. ఏవం విధా భైరవస్య పరిగీయతే /*

*సా పరా పరరూపేణ పరా దేవీ ప్రకీర్తితా //*

౧౭. ఈ విధంగా పరిపూర్ణం మరియు మహోన్నత రూపమైన దేవత అయిన పరాదేవి వలన ఆ విధంగా వివరింపబడ్డ భైరవుని సర్వోత్కృష్టతత్త్వం అవగతమవుతుంది ||

*18. శక్తిశక్తిమతోర్యద్వద్ అభేదః సర్వదా స్థితః /*

*అతస్తద్ధర్మ ధర్మిత్వాత్ పరాశక్తిః పరాత్మనః //*

౧౮. శక్తి ఎలా అయితే శక్తిస్వరూపుడి నుండి వేరుగా లేదో, యదార్ధ ధర్మసమానమైన ఉత్కృష్ట శక్తి అయిన పరాశక్తి ధర్మస్వరూపుడైన భైరవుని నుంచి వేరుగా లేదు ||

*19. న వహ్నేర్దాహికా శక్తిర్వ్యతిరిక్తా విభావ్యతే /*

*కేవలమ్ జ్ఞానసత్తాయాం ప్రారంభోయం ప్రవేశనే //*

౧౯. ఎలా అయితే మండించే శక్తి మంట నుండి వేరు కాదో, పరాశక్తి భైరవుని నుండి వేరు కాదు. ప్రారంభంలో జ్ఞానప్రవేశం వైపు వేసే మొదటి అడుగుగా వేరుగా ఊహించబడుతుంది ||

*20. శక్త్యవస్థాప్రవిష్టస్య నిర్విభాగేన భావనా /*

*తదాసా శివరూపీ స్యాశ్శైవీ ముఖమిహోచ్యతే //*

౨౦. శక్తి స్థితిని పొందినవారు అవిభాజ్యమైన శివుని గుర్తించగలుగుతారు. అప్పుడు వారే శివరూప సమానులై ఉంటారు. అందుకే శక్తియే శివరూపమని చెప్పబడినది.

***21. యథాలోకేన దీపస్య కిరణైర్భాస్కరస్య చ /***

***జ్ఞాయతే దిగ్విభాగాది తద్వచ్ఛక్త్యా శివః ప్రియే //***

౨౧. ఓ నిర్మలా! దశ, దిశ మరియు రూపం ఎలా అయితే కొవ్వొత్తి మంట లేదా సూర్యకిరణాల నుండి వెల్లడి అవుతాయో, అలాగే శక్తి మాధ్యమం ద్వారా శివుడు గోచరిస్తాడు ||

***22. శ్రీ దేవ్యువాచ***

***దేవదేవ త్రిశూలాఢ్య కపాలకృతభూషణా /***

***దిగ్దేశకాలశూన్యయా చ వ్యపదేశవివర్జితా //***

౨౨. దేవి చెప్తున్నది: త్రిశూలధారీ, కపాలభూషణుడైన ఓ దేవదేవా! కాల, దేశ, దిశలతో సంబంధం లేనిది మరియు విలక్షణమైన ఆ స్థితిని గురించి చెప్పండి ||

***23. యవస్థా భరితాకారా భైరవస్యోపలభ్యతే /***

***కైరూపాయైర్ముఖమ్ తస్య పరా దేవి కథం భవేత్ /***

***యథా సమ్యగహమ్ వేద్మి తథా మే బ్రూహి భైరవ //***

౨౩. ఓ భైరవా! నేను పూర్తిగా తెలుసుకునేట్టు చెప్పండి, సంపూర్ణ భైరవ స్థితిని ఏ విధంగా సాధించవచ్చు? మహోన్నత శక్తి పరాదేవి ఏ విధంగా భైరవస్వరూపం అయ్యింది? ||

***24. శ్రీ భైరవ ఉవాచ /***

***ఊర్ధ్వే ప్రాణో హ్యధో జీవో విసర్గాత్మా పరోచ్చరేత్ |***

***ఉత్పత్తిద్వితియస్థానే భరణాద్భరిత స్థితిః ||***

***ఒకటో ధారణ***

౧. భైరవుడు చెప్తున్నాడు:

ఉచ్ఛ్వాసానికి తర్వాత నిశ్వాసానికి ముందు సమయంలో (ప్రాణ మరియు అపాన ఉత్పత్తి బిందువుల వద్ద) మనసు ఏకాగ్రం చేస్తే విసర్గమైన పరమప్రాప్తి అనుభూతి ఉదయిస్తుంది ||

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Vignana+Bhairava+Tantram**

* * *